# డిజిటల్ వ్యవస్థపై అవగాహన పెంచుకోవాలి

**డీసీఎస్ఓ వెంకటేష్**

**విశ్వంభర, నల్లగొండ :** డిజిటల్ వ్యవస్థ పనితీరుపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని డిసిఎస్ఓ టి.వెంకటేష్ కోరారు. బుధవారం నల్గొండ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని "డిజిటల్ పాలన ద్వారా సమర్ధ, సత్వర పరిష్కారం" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక విధానాల ద్వారా సామర్థ్యాలను పెంచి, కేసుల పరిష్కారాన్ని వేగవంతం చేస్తూ డిజిటల్ న్యాయం అందించడం జరుగుతుందన్నారు. డిజిటల్ న్యాయం న్యాయ ప్రక్రియలను క్రమబద్ధీకరించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), మెషిన్ లెర్నింగ్ (ML) మరియు ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్ (OCR) వంటి వివిధ సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించుకుంటుందని వివరించారు. ఈ సాంకేతికతలు కేసు నిర్వహణ, చట్టపరమైన పరిశోధన, డాక్యుమెంటేషన్ ను ఆటోమేట్ చేయడంలో సహాయపడతాయని,



కేసు పరిష్కారానికి అవసరమైన సమయాన్ని గణనీయంగా తగ్గిస్తాయని పేర్కొన్నారు. సదస్సును ఉద్దేశించి లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, డ్రగ్ ఇన్ స్పెక్టర్ చిట్టిపోలు సంపత్ కుమార్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి, క్యాట్కో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలె వెంకటేశ్వర్లు, డీసీఐసీ కన్వీనర్ సీహెచ్. గురవయ్య, వినియోగదారుల సంఘాల నల్గొండ జిల్లా అధ్యక్షులు అన్నెబోయిన మట్టయ్య లు మాట్లాడుతూ డిజిటల్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు మార్పులు వచ్చాయని వివరించారు. వస్తువు కొనుగోలు, సేవల్లో లోపాలు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1915 కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో సహాయ పౌర సరఫరాల అధికారి ఎస్. రాజశేఖర్, శ్రీదేవి, డీ.రాము, వినియోగదారుల సంఘాల సమన్వయ కమిటీ నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ట మనోహర్, జిల్లా కోశాధికారి కొప్పోలు విమలమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు అస్మా మహ్మద్, ఎండి. ముస్తాఫా, న్యాయవాది కట్టెకోల నరసింహారావు, జిల్లా సహాయ కార్యదర్శి తిరందాసు ఆంజనేయులు, పసునూరి రాంబాబు, ప్రచార కార్యదర్శి దువ్వ గీత, ఆర్గనైజింగ్ సెక్రటరీ అద్దంకి దశరథ, డివిజన్ కార్యదర్శులు పోలగాని వెంకటేశ్వర్లు, గండూరి నర్సింహ, రాపోలు శివకుమార్, జిల్లా నాయకులు జూలూరు వెంకటేశం, తాందారి యాదయ్య, వివిధ కళాశాలల పాఠశాలల ప్రిన్సిపాల్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల

**విశ్వంభర, ఎల్బీనగర్ :** స్పోర్ట్స్ వన్ ఎలైట్ బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో, తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బ్యాడ్మింటన్ సంఘం సహకారంతో "తెలంగాణ ఓపెన్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ -2025 ముగింపు కార్యక్రమం లో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు.ఈ టోర్నమెంట్ మల్లంపేట్, బాచుపల్లిలోని స్పోర్ట్స్ వన్ ఎలైట్ బ్యాడ్మింటన్ అకాడమీలో జరగనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలా అండగా వుంటుంది అని ఆయన అన్నారు.33 జిల్లాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐటీ మంత్రి డి. శ్రీధర్ బాబు, నేషనల్ చీఫ్ కోచ్ పుల్లెల గోపిచంద్ గార్ల సహకారం తో క్రీడాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. మొత్తం రూ.2,25,000 నగదు బహుమతులు ఏర్పాటు చేశారు. ఎంట్రీ ఫీజుగా సింగిల్స్‌కు రూ.800, డబుల్స్ మరియు మిక్స్‌డ్ డబుల్స్‌కు రూ.1200గా నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో మాజీ జాతీయ కోచ్ శ్రీ భాస్కర్ బాబు, లక్ష్మణ్ కోసరాజు, కర్రెల్ల శ్రీనివాస్ రావు, ఏ.వి. రమణ రెడ్డి, . వికాస్ హర్ష తదితరులు పాల్గొన్నారు.

## నేడే చండూర్‌కు రాపోలు పర్యటన

**చేనేత కార్మికుల సమస్యలపై చర్చ కార్యక్రమం**




**విశ్వంభర, హైదరాబాద్ :** చేనేత సమస్యలపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్త పర్యటన చేపట్టిన తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ నేడు చండూర్ మున్సిపాలిటీలో పర్యటించనున్నారు. గత కొంతకాలంగా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికుల సమస్యలపై తన గళం వినిపిస్తూ వస్తున్నా రాపోలు వీరమోహన్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి చేనేత సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో చేనేత రుణమాఫీ పై పలు అనుమానాలు అలాగే బ్యాంకు, ప్రభుత్వం కార్మికుల రుణాల పై ఎక్కడలేని ఆంక్షలు విధించడం దారుణం అని అన్నారు. చేనేత కార్మికులకు ఉన్న సమస్యలపై(థ్రిఫ్ట్ ఫండ్ , లోన్ ల మంజూరి.. రుణమాఫీ , పలు అంశాలు , ) రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ చండూర్ మున్సిపాలిటీ కి రావడం జరుగుతుంది. చేనేత కార్మికులంతా స్థానిక శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం ఉంటుందని చేనేత ఐక్య వేదిక సోషల్ మీడియా కార్యదర్శి రావిరాల శ్రీనివాస్ నేత మీడియా సమావేశంలో తెలిపారు.

## ప్రజల సంక్షేమ అభివృద్ధికి నిరంతరం కృషి

**- ఇన్చార్జి షేక్ అక్బర్**



**విశ్వంభర, మలక్ పేట్ :** ప్రజల సంక్షేమ అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేస్తానని మలక్ పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి షేక్ అక్బర్ పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ ఎన్టీఆర్ నగర్ లోని మజీద్ ఏ ముస్తఫా కు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకుడు ఎస్కే.మహమ్మద్ ఆధ్వర్యంలో బుధవారం ఆయన లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామన్నారు. సీనియర్ నాయకులు అల్లావుద్దీన్ పటేల్, మజీద్ కమిటీ సభ్యులు మోహత్, ఇస్తాకార్, అక్బర్, చిన్న గౌస్ తదితరులు పాల్గొన్నారు.



**మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ లో నీ శివాని మహిళా కళాశాల-లో నూతనంగా రూపొందించిన 2026 క్యాలెండర్ ను కలశాల చైర్మన్ డా. రాంరెడ్డి, కరస్పాండెంట్ వెదిరే సుదర్శన్ రెడ్డి లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అనిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.**
**(విశ్వంభర, ఎల్బీనగర్)**

## గ్రామీణ మహిళలకు అండగా SHG (స్వయం సహాయక సంఘు) ఫెడరేషన్ భవనాలు

**ప్రతి గ్రామంలో రూ.10 లక్షలతో మహిళా భవనం నిర్మాణం**

**విశ్వంభర, హైదరాబాద్:** గ్రామీణ మహిళల ఆర్థిక, సామాజిక సాధికారత లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామస్థాయిలో స్వయం సహాయక సంఘాలు (SHGలు), ఫెడరేషన్లకు శాశ్వత వేదికగా మహిళా భవనాల నిర్మాణానికి సవరించిన మార్గదర్శకాలను జారీ చేసింది.

ప్రతి గ్రామంలో ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి, 200 గజాల్లో కనీసం 552 చదరపు అడుగుల విస్తీర్ణంతో మహిళా భవనాలు నిర్మించనున్నారు. ఒక్కో భవనానికి గరిష్టంగా రూ.10 లక్షల వరకు వ్యయం చేయనున్నారు. ఈ నిర్ణయం మహిళా సంఘాల బలోపేతానికి చారిత్రాత్మక ముందడుగు అని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు.



గ్రామ సభ తీర్మానం ఆధారంగా ప్రతిపాదనలు మండల, జిల్లా స్థాయిల ద్వారా జిల్లా కలెక్టర్ అనుమతితో పనులు ప్రారంభిస్తారు. నిర్మాణాలను పీఆర్ ఇంజినీరింగ్ సిబ్బంది పర్యవేక్షిస్తారు. ఉపాధి హామీ నిధులతో చేపట్టే ఈ పనులకు సామాజిక తనిఖీ తప్పనిసరి కాగా, పనులు పూర్తైన ఆరు నెలల్లో సోషల్ ఆడిట్ పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దశల వారీగా అన్ని గ్రామాల్లో SHG ఫెడరేషన్ భవనాలు నిర్మించి, మహిళలను నిర్ణయాధికార కేంద్రాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు.



**ఈ నెల 30 న వైకుంఠ ఏకాదశి సందర్భంగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని దర్శించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి ని ఆహ్వానించిన యాదగిరిగుట్ట ఆలయ ఈఓ వెంకట్రావు,ఆలయ అర్చకులు.**

## వర్కింగ్ జర్నలిస్టుల విభజన రద్దు చేయాలి

**డెస్క్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఇవ్వాలన్న డీజేఎఫ్‌టీ డిమాండ్**

**విశ్వంభర, హైదరాబాద్ :** వర్కింగ్ జర్నలిస్టులను రిపోర్టర్లు, డెస్క్ జర్నలిస్టులుగా విభజిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డెస్క్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ (డీజేఎఫ్‌టీ) డిమాండ్ చేసింది. అక్రెడిటేషన్ విషయంలో ఈ విభజన వివక్షకు దారితీస్తోందని పేర్కొంది. అక్రెడిటేషన్ పాలసీకి సంబంధించిన జీవో నెంబర్ 252ను సవరించి, డెస్క్ జర్నలిస్టులకూ అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయాలని కోరింది. బస్ పాసుల అంశంపై ఐ అండ్ పీఆర్ అధికారులు స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. బుధవారం హైదరాబాదు చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో జరిగిన సమావేశంలో డీజేఎఫ్‌టీ నూతనంగా ఏర్పాటైంది. డెస్క్, రిపోర్టర్ జర్నలిస్టులిద్దరూ వర్కింగ్ జర్నలిస్టులేనని, వారిని వేరు చేయడం అన్యాయమని నేతలు స్పష్టం చేశారు. అక్రెడిటేషన్ స్థానంలో మీడియా కార్డులు ఇవ్వడం డెస్క్ జర్నలిస్టులను రెండో



స్థాయికి నెట్టడమేనని విమర్శించారు. గతంలాగే అందరికీ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీజేఎఫ్‌టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాదిని ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా మస్తాన్, ట్రెజరర్‌గా నిస్సార్, ఉపాధ్యక్షుడిగా కేవీ రాజారామ్, జాయింట్ సెక్రటరీగా విజయ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశంలో జీవో-252 సవరణ, అక్రెడిటేషన్ కమిటీల్లో డెస్క్ జర్నలిస్టులకు ప్రాతినిధ్యం, ఐ అండ్ పీఆర్ కమిషనర్, జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు, రాష్ట్రవ్యాప్తంగా డెస్క్ జర్నలిస్టుల సంఘటనం వంటి తీర్మానాలు ఆమోదించారు.

## శంషాబాద్‌కు ప్రత్యేక జోన్ హోదా ఇవ్వాలి

**విశ్వంభర, శంషాబాద్ :** ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన శంషాబాద్‌ను చార్మినార్ జోన్‌లో విలీనం చేయడం అన్యాయమని, వెంటనే నాలుగు డివిజన్లతో ప్రత్యేక కార్పొరేషన్ జోన్‌గా ఏర్పాటు చేయాలని సీపీఐ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను ప్రభుత్వం పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. బుధవారం శంషాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, మండల కార్యదర్శి నర్ర గిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు ముదిరాజ్ పాల్గొని మాట్లాడారు.

నాలుగు డివిజన్లతో ప్రత్యేక జోన్ అవసరం : నర్ర గిరి ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి నర్ర గిరి మాట్లాడుతూ శంషాబాద్ మండలంలో అంతర్జాతీయ విమానాశ్రయం, రైల్వే స్టేషన్, ప్రధాన వాణిజ్య కేంద్రాలు, అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఈ ప్రాంతాన్ని చార్మినార్ జోన్‌లో కలపడం న్యాయమా? అని ప్రశ్నించారు.స్థానిక ప్రజలకు న్యాయం జరగాలంటే శంషాబాద్‌ను నాలుగు డివిజన్లతో ప్రత్యేక కార్పొరేషన్ జోన్‌గా ఏర్పాటు చేయాల్సిందే" అని స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను ప్రభుత్వం విస్మరిస్తోంది : ప్రభు ముదిరాజ్,భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అన్నెపు ప్రభు ముదిరాజ్ మాట్లాడుతూ,"శంషాబాద్ ప్రాంతంలో వేలాది మంది కార్మికులు, సామాన్య ప్రజలు నివసిస్తున్నారు. ప్రత్యేక జోన్ హోదా లేకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడుతోంది. ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం తగదు" అని అన్నారు. ప్రత్యేక జోన్ హోదా వెంటనే కల్పించకపోతే కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



## ఆర్ ఆర్ అపోలో మెడికల్ కోచింగ్ అకాడమీకి బెస్ట్ ఎంట్రన్స్ అవార్డ్

**విశ్వంభర, హైదరాబాద్ :** హైబిజ్ టీవీ ఆర్ ఆర్ అపోలో మెడికల్ అకాడమీకి "బెస్ట్ మెడికల్ ఎంట్రన్స్ కోచింగ్" విభాగంలో ప్రతిష్ఠాత్మక విద్యా మేధావిత్వ పురస్కారం అందజేశారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో మాజీ సిబిఐ జెడి లక్ష్మీనారాయణ, మల్లారెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ ప్రీతి రెడ్డి చేతుల మీదుగా మెడికల్ అకాడమీ చైర్మన్ నందికొండ రమణారెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఎలాంటి లాభా పెక్ష లేకుండా గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులను డాక్టర్లుగా తీర్చిదిద్దేందుకు లక్ష్యంగా ఈ అకాడమీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవార్డు రావడంతో తన బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. మరింత రెట్టింపు ఉత్సాహంతో పనిచేస్తూ గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతానన్నారు.

## వికలాంగురాలికి ట్రై సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి




**విశ్వంభర, మీర్ పేట్ :** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ లెనిన్ నగర్ మురళీకృష్ణ కళానగర్‌లో నివాసముంటున్న ఏ. చంద్రకళ అంగవైకల్యంతో బాధపడుతుండడంతో వారి విజ్ఞప్తి తో తక్షణమే స్పందించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అర్జీ ట్రై సైకిల్ మంజూరు చేసి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా బాధితురాలికి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్, మదారి రమేష్, జిల్లా విజయ్ ,కందుకూరు అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గా ప్రేమ్ సుందర్



**విశ్వంభర, నల్లగొండ :** మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ గా మునుగోడు నియోజకవర్గంలోని వెల్మకన్నే గ్రామానికి చెందిన ఆవుల ప్రేమ్ సుందర్ ను నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షుడు పొన్నం అశోక్ గౌడ్ ఈనెల 22న ఉత్తర్వులు జారీచేశారు. ఆయనను లీగల్ సెల్ తో పాటు మానవ హక్కుల మరియు సమాచార చట్టంలకు చైర్మన్ గా వ్యవహరించాలని ఆయన ఆ ఉత్తరంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రేమ్ సుందర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ, న్యాయవాదులు జి శ్రీనివాస్, చక్రవర్తి, ముక్కరం శ్రీను, కట్ట అనంతరెడ్డి, మామిడి బాలయ్య, వేములకొండ సత్తయ్య, గిరి లింగయ్య, పిట్టల సతీష్ తదితరులు ధన్యవాదములు తెలిపారు.

## కోడి గణేష్ కుటుంబానికి ఆర్థిక సహాయం




**విశ్వంభర, ఎల్బీనగర్ :** చైతన్యపురి లతా మెడికల్ స్టోర్స్ కోడి గణేష్ కొడుకు ఆకాష్ కోటి మందిలో ఒక్కరికి రాని బ్రెయిన్ సంబంధించిన మేలాస్ వ్యాధి తో బాధపడుతూ క్లిష్టమైన పరిస్థితిలో వెంటిలేటర్ పై ఉన్నాడు. రంగారెడ్డి జిల్లా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పెండెం కృష్ణ కుమార్ పిలుపుమేరకు మన తోటి కెమిస్ట్ కు జరుగుతున్న ఇబ్బంది ని దృష్టిలో పెట్టుకొని మనం అందరం తోచినంత సహాయం చేయాలని తెలపగా మంచి మనస్సుతో తమకు తోచినంత పంపించి సహాయం చేసిన మొత్తం రూ. 131136 ను చేసిన మొత్తాన్ని కోడి గణేష్‌కు అధ్యక్ష కార్యదర్శులు ట్రెజరర్ సభ్యులు అందజేశారు.సహకరించిన కెమిస్ట్ లందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, ట్రెజరర్ కే.మహేందర్ రెడ్డి, పున్న శ్రీనివాసులు, శ్రీనివాస్, వేణు, సాయి, నరేష్, గిరిధర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## హిందూపూర్ పార్లమెంట్ స్పోక్స్ పర్సన్ గా పాలచర్ల ముత్యాలప్ప



**విశ్వంభర రాప్తాడు :** రాప్తాడు మండలం పాలచర్ల గ్రామానికి చెందిన ముత్యాలప్పను కూటమి ప్రభుత్వం తరపున హిందూపూర్ పార్లమెంటు స్పోక్స్ పర్సన్ గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు శాసనసభ్యులు పరిటాల సునీతమ్మ తెలుగుదేశం పార్టీ ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ మరియు రాప్తాడు మండల ఇంచార్జ్ ధర్మవరపు మురళి నాపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత అప్పగించడం జరిగిందని కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసంతో ఈ బాధ్యతలను అప్పగించినందుకు పార్టీ ఆశయాలకు తగ్గట్టుగా క్రమశిక్షణతో నా బాధ్యతలను నిర్వహిస్తానని పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ పదవి సాధనలో ప్రోత్సహించిన తెలుగుదేశం పార్టీ రాప్తాడు మండల ఇన్చార్జ్ ధర్మవరపు మురళికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.